కొండా మురళి వ్యాఖ్యల ఎఫెక్ట్..
మంత్రి సురేఖ ఎన్నికల ఖర్చుపై
ఈసీకి బీజేపీ నేత ఫిర్యాదు

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -106 గురువారం 3 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా
ప్రభుత్వాసుపత్రులు

హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా ప్రభుత్వాసుపత్రులు

బంజారాహిల్స్‌లో ఏఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం

నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణ మన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మాని యా ఆసుపత్రిని నిర్మించబోతు న్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.

మిగతావి 2లో

మృతుల కుటుంబాలకు
కోటి పరిహారం

☛అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం☛క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే☛ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు☛ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం☛కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): పాశమై లారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్

మిగతావి 2లో

మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

- జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

ములుగు,జులై2(జర్నలిస్ట్ వార్త): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. 2026, జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు (నాలుగు రోజుల పాటు) జాతర జరుగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026

మిగతావి 2లో

దేశానికి మోడల్‌గా తెలంగాణ
డిజాస్టర్ మేనేజిమెంట్

☛తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
☛దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
☛రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): : ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపా రుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ

మిగతావి 2లో

తెలంగాణలో విస్తారంగా వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్,

మిగతావి 2లో

బనకచర్లపై దుష్ప్రచారాలు
ఆపండి

☛అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం..మీరు సిద్దమా..?
☛సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ లు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు

మిగతావి 2లో

నాకు వేరే ఆప్షన్ లేదు..

- సీఎం పదవిపై డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు..!

కర్నాటక,జులై2(జర్నలిస్ట్ వార్త): కర్నాటక ముఖ్యమంత్రి మార్పుపై ఇటీవల పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారనే ప్రచారం జరిగింది. అయితే, వార్తలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెక్ పెట్టారు. డీకే శివకుమార్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదేళ్లు తానే కర్నాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఎవరికి సందేహాలున్నాయని ప్రశ్నించారు. సీఎం మార్పుపై ప్రతిపక్ష పార్టీ బీజేపీ, జేడీఎస్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన

మిగతావి 2లో

బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

- పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక

/న్యూఢిల్లీ, జులై2(జర్నలిస్ట్ వార్త): బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షు లను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..

మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివే స్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ దీనికి ఆమోదం తెలుపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మల జాతర వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనుండగా,28వ తేదీన కన్నెపల్లి నుంచి సారలమ్మ, 29వ తేదీన చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30వ తేదీన భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇక 31వ తేదీన అమ్మవార్ల వనప్రవేశం ఈ జాతర ముగుస్తుందని పూజారుల సంఘం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మేడారం మహాజాతరను నిర్వహిస్తుం టారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన ఈ మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.

తెలంగాణలో విస్తారంగా వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుల ఎన్నికైన సంగతి తెలిసిందే.

నాకు వేరే ఆప్షన్ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపడేశారు. వారంతా పార్టీ అధిష్టానమా? ప్రశ్నించారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ తనకు మరో ఆప్షన్ లేదని వ్యాఖ్యానించారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని ఎవరికీ అడగలేదని.. నాయకత్వ మార్పు అంశంపై బహిరంగ ప్రకటనలు చేసే నాయకులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అందరూ కష్టపడి పని చేశారని, తనలాంటి లక్షలాది మంది కార్యకర్తలు పని చేశారని.. మనం మొదట వారి గురించి ఆలోచించాలన్నారు. సిద్ధ రామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు 'వేరే మార్గం' లేదని తెలిపారు. 'నా దగ్గర ఏ ఆప్షన్ ఉంది? నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. దానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పార్టీ హైకమాండ్ ఏం చెప్పినా.. ఏం నిర్ణయించినా అదే జరుగుతుంది. నేను ఇప్పుడు ఏం చర్చించాలనుకోవడం లేదు. లక్షలాది మంది కార్యకర్తలు ఈ పార్టీకి మద్దతు ఇస్తున్నారు' అంటూ డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.సిద్ధరామయ్య నాయకుడిగా ఉండడం పార్టీలో 'ఎలాంటి అసంతృప్తి' లేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అయితే, ఇటీవల కర్నాటక ముఖ్యమంత్రిని మార్చబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. పలువురు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు సైతం ఇందుకు బలాన్ని చేకూర్చాయి.

కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహ ణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'వాతా వరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపో యానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్ముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

కదుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్ట్‌లను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్న ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై2(జర్నలిస్ట్ వార్త): పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు,

పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం పక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ పక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల పక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
గురువారం 3 జులై 2025

బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు :ఎమ్మెల్యే దొంతి.

- 50 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాలు..

చెన్నారావుపేట/జూలై2(జర్నలిస్ట్ వార్త): బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు తొలగి పోతాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.బుధవారం చెన్నారావుపేట మండలం తో పాటు నెక్కొండ మండలంలో 50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆర్ఎంబి, నిర్మాణం కానున్న పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలను ఇబ్బందులు తప్పనున్నాయని , ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట పీసీసీ సభ్యులు మండల అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి,బ్లాక్ కార్యదర్శి, మాజీ ఎంపిపి వర్కింగ్ ప్రెసిడెంట్ లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ కాంగ్రెస్ బీసీ సెల్ మైనార్టీ సెల్ ఎస్టీ సెల్, ఎస్సి సెల్,కిసాన్ సెల్,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సమ్మె నోటీస్ అందజేత

సత్తుపల్లి/జూలై2(జర్నలిస్ట్ వార్త): ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈనెల 9 జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సత్తుపల్లి, వేంసూరు మండల లకు సంబంధించిన ఆశ వర్కర్స్ యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ .26,000 ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు కనీస వేతన అమలు, దేశ రక్షణ, లేబర్ కోడ్ రద్దు తదితర డిమాండ్ల సాధనకు తలపెట్టిన సమ్మెలో తాము పాల్గొంటున్నామని సమ్మె నోటీసును సంబంధిత వైద్యాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీస్

భూపాలపల్లి/జూలై2(జర్నలిస్ట్ వార్త): ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు.మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్ , టేకుమట్ల ఎస్ఐ డి.సుధాకర్, సీసీ ఫసియుద్దిన్ పాల్గొన్నారు

ఇళ్ల మధ్యలో జామాయిల్ ప్లాంటేషన్

సత్తుపల్లి ఫారెస్ట్ అధికారుల నిర్వాకం



సత్తుపల్లి/జూలై 2(జర్నలిస్ట్ వార్త): సాధారణంగా ఫారెస్ట్ అధికారులు జామాయిల్ సాగు విశాలమైన మైదానం దట్టమైన అడవి ప్రాంతాన్ని జనావాసాలకు దూరంగా చేస్తూ ఉంటారు, దానికి భిన్నంగా గతంలో సత్తుపల్లి ఫారెస్ట్ అధికారులు సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి, వెనుక భాగంలో గాంధీనగర్, ద్వారకాపురి కాలనీ, జవహర్ నగర్ కాలనీలకు పక్కన ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ ఫారెస్ట్ భూమి లో పదేళ్ల క్రితం జామాయిల్ మొక్కలు సాగు చేయడం తో ఆ ప్రాంతంలో జామాయిల్ మొక్కలు 50 నుంచి 60 అడుగుల ఎత్తు వరకు విస్తరించి ఇళ్ల మధ్యలో ఆటంకంగా ఎదిగాయి. సాధారణంగా అడవి ప్రాంతంలో సాగు చేసే జామాయిల్ మొక్కలను సత్తుపల్లి ఫారెస్ట్ అధికారుల నిర్వాకం తో సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 304 సర్వే నెంబర్ లో 18 హెక్టార్ల విస్తీర్ణంలో జామాయిల్ సాగు చేయడం తో పదేళ్ల సాగు తర్వాత జామాయిలు విపరీతంగా 50 నుంచి 60 అడుగుల ఎత్తు పెరగటంతో పాటు నిరంతరం విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తూ జామాయిల్ మొక్కలు ప్రమాదకరంగా మారాయి. ఇళ్ల మధ్యలో విపరీతమైన ఎత్తు పెరగటంతో పాటు ఏ క్షణమైన గాలి, దుమారం ఏర్పడితే చెట్లు తిరిగి ఇండ్లు జనాల మీద పడే ప్రమాదం ఉంది. గత ఏడాది జూన్ ,జూలై మాసంలో విపరీతమైన వర్షాలకు జహార్ నగర్, ద్వారకాపురి కాలనీ లో జామాయిల్ చెట్లు విరిగిపడి విద్యుత్ లైన్ నాలుగు స్తంభాలు ధ్వంసం అవటంతో విద్యుత్ అధికారులు ఆఘమేఘాల మీద రెండు రోజులు కష్టపడి విద్యుత్తు లైన్ పునరుద్ధరించారు. ఈ ఏడాది మే, జూన్, జూలై ,నెలలో భారీ వర్షాలకు చెట్లు తిరిగి ఇళ్ల,జనాల ఎవరి మీద పడిపోతాయో అని గాంధీనగర్ ద్వారకాపురి ,జహార్ నగర్ కాలనీ ప్రజలు నిత్యం భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారు. దీనికి తో పాటుగా జహార్ నగర్, ద్వారకాపురి కాలనీ గాంధీనగర్ లో కాలనీ లో విపరీతమైన ఎత్తు పెరిగిన జామాయిల్ మొక్కలు విద్యుత్ తీగల కు ఆనుకొని ఉండటంతో పాటు ఆదివారం,సోమవారం రాత్రి వేచిన గాలి దుమారానికి కురిసిన వర్షానికి జామాయిల్ కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడిపోవటం తో సుమారు 4 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో జహార్ నగర్, కొమ్మేపల్లి కాలనీ, ద్వారకాపురి కాలనీ ప్రజలు దోమల బెడదతో చిన్న పిల్లలతో అనేక ఇబ్బందులు పడ్డారు. చివరికి విద్యుత్ అధికారులు అర్ధరాత్రి జోరు వర్షం లెక్కచేయకుండా విద్యుత్తు లైన్ లో క్లియర్ చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ సరఫరాతో పాటు ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు నిత్యం భయం తో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, కలెక్టర్, ఫారెస్ట్ ఉన్నత అధికారులు స్పందించి ఇళ్ల మధ్యలో ఉన్న జామాయిల్ మొక్కలను తొలగించాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

జామాయిల్ చెట్లతో విద్యుత్ సరఫరా కు తరచూ అంతరాయం ఏర్పడుతుంది

: సత్తుపల్లి పట్టణ విద్యుత్ ఏఈ. శరత్ బాబు

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జహార్ నగర్, ద్వారకాపురి కాలనీ, గాంధీనగర్ తదితర కాలనీలలో ఫారెస్ట్ అధికారులు ఆధీనంలో సాగు చేస్తున్న జామాయిల్ చెట్లతో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతుంది. ఎన్నిసార్లు విద్యుత్ లైన్లు పునరుద్ధరించిన కొద్దిపాటి గాలి దుమారానికి కూడా విపరీతమైన ఎత్తు పెరిగిన చెట్లు విద్యుత్ తీగలపై పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతుంది. గత ఏడాది కూడా గాలి దుమారం తో చెట్లు విరిగి పడిపోవడంతో 2 విద్యుత్ స్తంభాలు విద్యుత్తు లైన్ పూర్తిగా దెబ్బ తిన్నది. దీంతో తీవ్ర నష్టం ఏర్పడింది. జిల్లా కలెక్టర్ ఫారెస్ట్ ఉన్నతాధికారులు,సత్తుపల్లి ఫారెస్ట్ అధికారులు స్పందించి విద్యుత్ లైనుల కి ఆనుకొని ఉన్న జామాయిల్ చెట్లను తొలగిస్తే విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

వర్షాకాలం వచ్చింది

-పంట కాలువల మరమ్మత్తులు చేయండి

సత్తుపల్లి/జూలై2(జర్నలి%ర్% వార్త): సత్తుపల్లి మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో సత్తుపల్లి మండలంలో వ్యవసాయ పనులు జోరుగా ఊపందుకున్నాయి. అయితే ప్రతిసారి పంట కాలువల మరమ్మతులు నోచుకోవడం లేదు. కనుక దీనిపై దృష్టి పెట్టాలంటూ రైతులు కోరుతున్నారు. కొన్ని కాలువలలో పిచ్చి మొక్కలు, తూటి కాడలు ఏపుగా పెరిగి అడవులను తలపిస్తున్నాయి.కనుక వాటిని తొలగించి సమృద్ధిగా సాగునీరు అందించాలని అదేవిధంగా మరికొన్నిచోట్ల కాలువల కట్టలు దెబ్బతిన్నాయని వాటిని సరి చేయవలసిందిగా మండల రైతులు కోరుతున్నారు. మరమత్తులు చేయకపోతే కాలువలో నీరు ప్రవహించక వర్షాలు వెనకాడినప్పుడు కాలువ లలో నీటి ప్రవాహానికి ఇవి అడ్డుపడి నీరు పారదని అందువలన పంటలకు ఇబ్బంది ఏర్పడుతుందని రైతులు తెలియజేశారు. కావున అధికారులు ఈవైపుకి దృష్టి సారించి పంట కాలువల పై దృష్టి పెట్టి వాటి మరమ్మత్తులు చేయవలసిందిగా మండల వ్యాప్తంగా రైతాంగం కోరుతున్నారు.

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

-జక్కంపూడి కిషోర్.

తల్లాడ/జులై2(జర్నలిస్ట్ వార్త): భారీ వర్షాలకుప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనిజక్కంపూడి కిషోర్.అన్నారు. బుధవారం మండల పరిధిలో బిల్లుపాడు గ్రామంలో పర్యటించిన మండల అధికారి సురేష్ బాబు బుధవారం మాట్లాడుతూ రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. అధికారులతో కలిసి జక్కంపూడి కిషోర్ ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు గ్రామ సెక్రెటరీ సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చెయ్యాలి

-ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి/జూలై2(జర్నలిస్ట్ వార్త): యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చెయ్యాలనిఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు.బుధవారం హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఈ ఎన్ సీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ ఎన్ సీ కనకరత్నం, ఎస్ఈ చక్రవర్తి, ఈఈ వెంకటేశ్వర్లు, పలువురు డీఈ లు, ఏఈ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో భూపాలపల్లి నియోజకర్గంలో పలు గ్రామాలల్లో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన గుత్తేదారులతో నాణ్యతతో పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. రంగాపురం – రేపాకపల్లి గ్రామాల మధ్య కొత్తగా హైలెవల్ వంతెన అవసరం ఉందని ఎమ్మెల్యే ఈ ఎన్ సీ కి సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఈఈ ని కోరారు. వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.భూపాలపల్లిలో పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంతో పాటు రేగొండలో సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి/జూలై2(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరి అయిన చెక్కులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందాడి సుదర్శన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, మచ్చ నిలయ, మచ్చ రమేష్, మదెల వెంకన్న, శ్రీనివాస్, వల్లపు కుమారస్వామి, వీరాని ప్రవీణ్, చిన్న పాక ఎల్లయ్య నరసింహుల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు వితరణ

-ఘనగా పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు. -ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కు నోట్ బుక్స్ పంపిణి.

కల్లూరు/జులై2(జర్నలిస్ట్ వార్త): పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బి. ఆర్.యస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు బి.ఆర్.యస్ పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు,అనుచరులు, ట్రస్ట్ సభ్యులు,అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయితీ కి చెందిన పోట్రు ప్రవీణ్ ,పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్నారు.జన్మదిన వేడుకలు సందర్భంగా కల్లూరు మున్సిపల్ పారిశుద్య కార్మికులకు,ప్రభుత్వ హాస్పిటల్ 108 సిబ్బంది కి, విద్యుత్ శాఖ కార్మికులకు రైన్ కోట్లు పంపిణి చేసారు. వీరు ఎండా వాన అని తేడా లేకుండా పని చేసే కార్మికులు కాబట్టి వర్షాకాలంలో వీరు తడవకుండా పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు ప్రవీణ్ జన్మదినం సందర్భంగా వీరందరికీ రైన్ కోట్లు పంపిణీ చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధం రోడ్డు లో యు.పి.ఎస్ గవర్నమెంట్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి ప్లేట్ లు, వాటర్ బాటిల్స్, విద్యార్థిని విద్యార్థులకు పలకలు,బుక్స్, కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోట్రు కిరణ్, కాటేపల్లి రజనీకాంత్, కొత్తపల్లి వెంకట్, ఖమ్మంపాటి రమేష్, బసవయ్య, కొరకొప్పు ప్రసాద్, మేకల హనుమంతరావు,బండరపల్లి నాగేశ్వరావు, బాలకృష్ణ,మోదుగు రమేష్, షేక్ నయీం,గద్దె నరేష్, ఏనుగుల అంజి, ట్రస్ట్ సభ్యులు, ప్రవీణ్ అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకే అందాలి..

బిఆర్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోంది.

కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులలో కేసీఆర్, కేటీఆర్ లు జైలుకు వెళ్లడం ఖాయం

వేలేరు/జులై2(జర్నలిస్ట్ వార్త): బి ఆర్ ఎస్ ప్రభుత్వం గత 10ఏళ్ల పాలనలో అవినీతి సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందని స్టేషన్ ఘన్ పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి బుధవారం అన్నారు. హనుమకొండ జిల్లా వేలేరుమండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని

17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 01వెయ్యి 972 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దరఖాస్తు చేసుకున్న 3 నుండి 4నెలలలో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, సన్నాలకు 500రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని పేర్కొన్నారు. గత పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలు, వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించుకున్నారో మనందరికీ తెలుసని అన్నారు. ఆనాడు గొప్పగా లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ద్వారా 50వేల ఎకరాలకు కూడా సాగు నీరు అందలేదని, ఈరోజు కాళేశ్వరం కుంగిపోయి, కూలిపోయే స్థితికి వచ్చిందని

అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మూడు పిల్లర్లే కదా బాగుచేస్తే సరిపోతుంది కదా అంటున్నారు. కానీ ఆపని ఎవరూ చేయాలి.ఇంజనీర్లు చేయాలి నిజంగా ఇంజనీర్లు చేస్తే ఇప్పుడు అది కూలిపోకపోయేదని, అన్ని మనకే తెలుసు, నా అంత తెలివి ఎవరికీ లేదు అని నీటి పారుదల ప్రాజెక్టులలో కేసీఆర్ జోక్యం చేసుకోవడం వల్లనే కాళేశ్వరం కూలిపోయిందని ఆరోపించారు. మనిషికి గుండె ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మెడిగడ్డ అంత ముఖ్యమని మెడిగడ్డ లేకుండా కాళేశ్వరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా బిఆరఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన జరుగుతున్న న్యాయ విచారణలో కేసీఆర్, హరీష్ రావు అనేక తప్పిదాలకు పాల్పడ్డారు, కాళేశ్వరం కూలిపోవడానికి కేసీఆర్ హరీష్ రావులే కారణం అని విచారణ కమిటీ చెబుతోందని అన్నారు. ఈ విషయం ప్రజల్లోకి వెళ్లకుండా ప్రజలను తప్పుదారి పట్టించడానికి కృష్ణ, గోదావరి జలాలలో అన్యాయం జరుగుతుందని మాట్లాడడానికి కాస్త అయిన సిగ్గు ఉండాలని మండి పడ్డారు. గోదావరి పెన్నా నదుల అనుసంధానం ప్రతిపాదన గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, అప్పుడే టెండర్లు పిలిచారు పనులు ప్రారంభించారాని అన్నారు. ఇప్పుడు వాటికీ పేర్లు మార్చి గోదావరి పైన పోలవరం, కృష్ణ నది పైన బనకచర్ల లింక్ ప్రాజెక్టు అని పనులు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టులకు నాంది పలికింది కేసీఆరే అని అన్నారు. నది జలాలపైన బేషజాలు ఉంటే తెలంగాణ, ఆంధ్రలో ఉన్న అన్ని ప్రాజెక్టులను కట్టుకోవాల్సిందే రాయలసీమకు నీళ్ళు ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్ని రకాలుగా సహకరిస్తామని చెప్పిన కేసీఆర్ ఈరోజు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ హక్కులే ముఖ్యమని, తెలంగాణకు చెందాల్సిన నది జలాలను మనం కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులను ఆపి తీరుతామని అన్నారు. దానికి సంబంధించిన ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వంతో, కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి,నీటి పారుదల శాఖ అధికారులు అనేక సార్లు కలిసి విజ్ఞప్తి చేయడం వల్లనే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించిందని తెలిపారు. దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. 10ఏళ్ళు అధికారంలో ఉండి వేల కోట్లు సంపాదించుకొని, ఆ అవినీతి సొమ్ముతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. యూ ట్యూబ్ లు, సోషల్ మీడియా అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందించడంలో, రాష్ట్ర హక్కులను కాపాడడంలో వెనకడుగు వేసేది లేదని అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కోమి, ఎంపిడివో లక్ష్మీ ప్రసన్న, ఎ ఒ కవిత,ఎపిఒ కవిత ఎంపీఓ భాస్కర్, స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన చేతగాక ప్రతిపక్షల పై చౌకబార్ మాటలా

వర్ధన్నపేట/జులై2(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ముఖ్య మంత్రి కి పరిపాలన చేతగాక ప్రతిపక్ష పై చౌకబార్ మాటలు మాట్లాడడం సిగ్గు చేటని వర్ధన్నపేట ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి అన్నారు.మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వర్ధన్నపేట మండలంలోని బండౌతపురం,రామవరం ఎంపిటిసి పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు

రెండు సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామాల్లో బి ఆర్ ఎస్,కేసీఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడు,పరిపాలన చేతగాక ప్రతిపక్షల పై చౌకబార్ మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని.అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం భిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుగొండ వేణుగోపాల్ రావు, ఇన్చార్జులు పెంచాల కుమారస్వామి, దుగ్యాల మాధవరావు, కొండేటి శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షుడు,నక్క ఉప్పలయ్య,మాజీ సర్పంచ్,కర్ర వెంకటరెడ్డి,బుంగ ప్రవీణ్ లత,మండల యూత్ అధ్యక్షులు పోనుగోటి.చంద్రరావు పార్టీ సభ్యులు,పార్టీ సీనియర్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు

దేవాలయాల సందర్శన కరపత్రాల పంపిణీ ప్రచారం

సత్తుపల్లి/జులై 2(జర్నలిస్ట్ వార్త): ఒకేరోజు కేవలం 600 రూపాయలతో మూడు పుణ్యక్షేత్రాలు దర్శనం కల్పిస్తున్నామని సత్తుపల్లి ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ కిన్నెర ఆనంద్ తెలిపారు.బుధవారం వారు మాట్లాడుతూ మూడు పుణ్యక్షేత్రాలు ఒకటి వాడపల్లి, 2 పారిజాత కొండ, 3 ద్వారకాతిరుమల ఉంటుందని మూడు పుణ్యక్షేత్రాలు లో దర్శనం అయిన తర్వాత తిరిగి రావడం జరుగుతుంది అన్నారు. పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఇందులో భక్తులు 24 గంటలు టికెట్లు బుకింగ్ చేసుకున్నారన్నారు. టికెట్ ధర పెద్దలకు రూ .600, పిల్లలకు రూ .320 ధర గా నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా ఈ సదవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన ఎస్ వి రాఘవులు

తల్లాడ/జులై2(జర్నలిస్ట్ వార్త): ఇటీవల కాలుకు ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న జనగామ శాసనసభ్యులు బి ఆర్ఎస్ అధినేత పల్లా రాజేశ్వర రెడ్డి ని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఈశ్వరయ్య అడ్వకేట్ ,,ప్రస్తుత ,,జనసేన ఆంధ్రప్రదేశ్ నాయకులు మరియు ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు ఎస్ వి రాఘవులు రాజేశ్వర రెడ్డి విశ్రాంతి తీసుకుంటున్న గండిపేట దగ్గరలోని ఫామ్ హౌస్ కి వెళ్లి పరామర్శించినారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినారు పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి సూర్యదేవర నీలిమ రాజేశ్వర్ రెడ్డి తల్లి ని కూడా పరామర్శించినారు పరామర్శించిన వారిలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు జి వి రావు ఐద్వా రాష్ట్ర నాయకురాలు మరియు అడ్వకేట్ డి ఇందిరా కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు పరామర్శించిన వారికి పల్లా రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు

ఆలయంలో లైటింగ్ ఏర్పాటు



పర్వతగిరి/జులై2(జర్నలిస్ట్ వార్త):శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి పర్వతగిరి దేవాలయానికి రూ. 30 వేల విలువైన లైటింగ్ %ఈ% ఎలక్ట్రికల్ వైరింగ్ సామానును పర్వతగిరి గ్రామానికి చెందిన తారక ఎలక్ట్రికల్స్ యజమాని ఆడెపు రవి దేవాలయ కమిటీ వారికి బుధవారం అందించారు. అట్టి ఎలక్ట్రిషన్ పనిని (వైరింగ్ %ఈ% లైటింగ్ ఫిట్టింగ్ వర్క్) ను పర్వతగిరి గ్రామానికి చెందిన ఎలక్ట్రిక్ వర్కర్లు గుగులోతు వీరన్న , భాసాని మనోజ్ బృందం సభ్యులు పనిని పూర్తి ఉచితంగా చేసివ్వడం జరిగింది. వారికి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామస్తులకు ఇబ్బందులు కలిగించవద్దు

పర్వతగిరి/జులై2(జర్నలిస్ట్ వార్త):గ్రామస్తులకు ఇబ్బందులు కలిగించవద్దనితహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. బుధవారంమండలంలోని చింత నెక్కొండ గ్రామం లో రోడ్డుకు అడ్డంగా కొందరు గ్రామస్తులు మొరం పోయడంతో వర్షం నీరు ఆగి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని తహసీల్దార్ వెంకటస్వామి జేసీబీ తో నీటిని తొలగించారు. వర్షకాలంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ఒరుగంటి శ్రీను, గురువా రావు జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

షాక్ సర్క్యూట్ తో మూగజీవాలు మృతి

ఏటూరునాగారం/జులై2(జర్నలిస్ట్ వార్త):షాక్ సర్క్యూట్ తో బుధవారం మూగజీవాలు మృతి చెందాయని బాధితులు వాపోతున్నారు.వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం చిట్యాల గ్రామానికి చెందిన సోడే నారాయణ. సోడే రాకేష్ ల ఒకరిది దుక్కిటి ఎద్దు. రూ. 60.వేల. మరొకరిది ఆవుదూడ. రూ. 20.వేల విలువగల పశువులు మంగళవారం రాత్రి చిట్యాల గ్రామంలో గల బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ కు గల ఫెన్సింగ్ కు విద్యుత్ షాక్ సర్క్యూట్ అవడం వలన మూగ జీవాలు మరణించడం జరిగింది. కాగ దుక్కిటి ఎద్దు మృత్యువాత పడగా వ్యవసాయం చేసుకుని బతికి మా కుటుంబాన్ని పోషించుకునేది. ఇప్పుడు ఆ వ్యవసాయం భారమైందని వాడినని బోరున విలపించారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించగలరని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రైవేట్ స్కూళ్లలో పేద పిల్లలకు 25% సీట్లు ఇవ్వాలి..

మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. మైస. ఉపేందర్ మాదిగ

ధర్మసాగర్/జూలై2(జర్నలిస్ట్ వార్త): ప్రైవేట్ స్కూళ్లలో పేద పిల్లలకు 25శాంతం సీట్లు కేటాయించి, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస.ఉపేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జర్నలిస్ట్ వార్తతో మాట్లాడుతూ కేంద్రం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదని ప్రశ్నించారు.విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 121సీ ప్రకారం.. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లనుకేటాయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చొరవతీసుకొని ప్రైవేట్ స్కూల్ లలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

మొహర్రం వేడుకలకు పరుపాటి ఆర్థిక సహాయం

రాయపర్తి/జులై2(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలో మొహర్రం వేడుకలకు బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 10000 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో మొహరం వేడుకలను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బందెల బాలరాజు,గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,ప్రధాన కార్యదర్శి చందు రాము, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య,కసరబోయిన రాజు,బండి లింగయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్,ఉబ్బని సింహాద్రి, కసరబోయిన కుమార్, బల్లెం యాదగిరి,కుంట రాంబాబు, పెద్దగోని ప్రసాద్, బండారి అశోక్, గుడ్ల గురునాథం ఉబ్బని మధు, మైస వెంకటేశం, చందు లక్ష్మన్,ఎండీ యూసఫ్,ఎండీ అస్గర్,ఎండీ ఖాజా, మామిండ్ల అశోక్,ఎండీ వాజీద్,ఐత జంపి, పిరని రాజు, గారె నరేష్, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం అభివృద్ధి కోసం విరాళం ఎమ్మెల్యే

హుజురాబాద్/జూలై2(జర్నలిస్ట్ వార్త): కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం అభివృద్ధి నిమిత్తం హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తమ సొంత డబ్బులు ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలను బుధవారం విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని కమలాపూర్ సీనియర్ నాయకులు తిరుపతి రావు , మాజీ జడ్పీటీసీలు నవీన్ , లక్ష్మణ్ , పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి , కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్ , దేవేందర్ రావు రాజమౌళి , కాజా అసోవోద్దీన్ , శ్రీధర్ రావు కలిసి భీంపల్లి గ్రామంలోని గౌడ్ కులస్తులకు,గ్రామ ప్రజలకు అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, దేవాలయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో విరాళాన్ని అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలంచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

ధర్మసాగర్/జూలై 2(జర్నలిస్ట్ వార్త): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటికి తిరిగి స్వయంగా బుధవారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వద్దకు వెళ్లి సమయానికి బిల్లులు అందుతున్నాయా, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాలను లబ్ధిదారులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లకు

సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు రావడం లేదని లబ్ధిదారలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు పర్యావేక్షించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని మీకు బిల్లులు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

పెద్దపెండ్యాల మాజీ సర్పంచ్ తోట స్రవంతి అకాల మరణం బాధాకరం.

ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్/జులై2(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో బుధవారం అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పెద్దపెండ్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాధించాలని ప్రార్థించారు.

వారి వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



మృతి చెందిన తోట స్రవంతి

పేద ప్రజల సంక్షేమ దిశగా పనిచేస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్/జూలై2(జర్నలిస్ట్ వార్త): పేద ప్రజల సంక్షేమ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన 71మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 71లక్షల 08వేల 236రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పంపిణీ చేశారు.కడియం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దరఖాస్తు చేసుకున్న 3నుండి 4నెలలలో లబ్ధిదారులకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు ధర్మసాగర్ మండలంలో 2139 మందికి 18కోట్ల 67లక్షల 18వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పేద ప్రజల సంక్షేమనికి కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, సన్నాలకు 500రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

కొండా మురళి వ్యాఖ్యల ఎఫెక్ట్..

మంత్రి సురేఖ ఎన్నికల ఖర్చుపై ఈసీకి బీజేపీ నేత ఫిర్యాదు

మంత్రి కొండా సురేఖపై కేంద్ర ఎన్నికల సంఘానికి మరో ఫిర్యాదు

ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని బీజేపీ నేత ప్రదీప్ రావు ఆరోపణ

రూ.70 కోట్లు ఖర్చు చేశామన్న కొండా మురళి వ్యాఖ్యలే ఫిర్యాదుకు ఆధారం

ఇప్పటికే ఈ విషయంపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎన్నికల వ్యయం విషయంలో కొత్త చిక్కుల్లో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఖర్చు చేసి, ఎన్నికల సంఘానికి తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ఆరోపిస్తూ బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీ) ఫిర్యాదు చేశారు.ఇటీవల మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి చేసిన వ్యాఖ్యలే ఈ ఫిర్యాదుకు ప్రధాన కారణంగా నిలిచాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం తాము సుమారు 70 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇందుకోసం తమకున్న 500 ఎకరాల భూమిలో 16 ఎకరాలు అమ్మవలసి వచ్చిందని ఆయన బహిరంగంగా పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఉన్నత వర్గాలతోనే పోటీపడ్డానని, తనకు ఎవరూ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఎన్నికల వ్యయ పరిమితిని మించి ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

కొండా మురళి చేసిన ఈ వ్యాఖ్యలను ఆధారంగా చూపుతూ, ప్రదీప్ రావు తన ఫిర్యాదును ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా సురేఖపై బీజేపీ అభ్యర్థిగా ప్రదీప్ రావు పోటీ చేశారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఖర్చుకు, వాస్తవ ఖర్చుకు పొంతన లేదని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కూడా ఇదే అంశంపై ఈసీని ఆశ్రయించారు. ఇప్పుడు బీజేపీ నుంచి కూడా ఫిర్యాదు అందడంతో కొండా సురేఖపై ఒత్తిడి పెరుగుతోంది.

జి.ఎం.పి.ఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

ఐనవోలు/జూలై2(జర్నలిస్ట్ వార్త): ఈనెల 4న జిల్లా 3వ మహాసభ కాజీపేట పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఐనవోలు మండల గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరు కావాలి. అని ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్టు చిన్న రాజు యాదవ్ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ర్యాలీ ప్రారంభమవుతుందని ఐనవోలు మండలం నుండి గొల్ల కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చాఈ సమావేశంలో పిడుగు దయాకర్ సొసైటీ అధ్యక్షులు ఉడుత చేరాలు ఉపాధ్యక్షులు నల్లబెట్ట వెంకటయ్య ఉడుత సమ్మయ్య నల్లబెట్ట రాజు ఉడుత రాజు నల్లబెట్ట యాదయ్య తీగల చంద్రు ఉడుత సమ్మయ్య నల్లబెట్ట యాకయ్య ఉడుత చంద్రయ్య నల్లబెట్ట సోమయ్య ఉడుత చిన్న తదితరులు పాల్గొన్నారు